సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 27, డిసెంబర్ 2024 పేజీలు - 8

# ప్రాచీన ఉమామహేశ్వర శివాలయ నూతన కమిటీ ఎన్నిక




సంస్థాన్ నారాయణపురం.మేజర్ న్యూస్ః నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాచీన ఉమామహేశ్వర శివాలయ నూతన కమీటిని గురువారం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా పాలకూర్ల సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సురపల్లి జవహార్, సహాయ కార్యదర్శులుగా సోమనబోయిన కృష్ణకూమర్ యాదవ్, బాకారం గణేష్ సాగర్, సూర చిన్న రాజయ్య, కోశాధికారిగా దూసరి శ్రీను, ప్రచార కార్యదర్శిగా గొల్లూరి శ్రీశైలం సాగర్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం మాజీ ఉధ్యక్షులు పల్లె గోపాల్ రెడ్డి, పాలకూర్ల గిరిగౌడ్; పల్లె సీతారాం రెడ్డి, వీరమల్ల కేశవులు గుప్తా, పాలకూర్ల యాదయ్య (సూర్య), సాదు వెంకన్న, గూడూరి ఇంద్రసేనా రెడ్డి, ఇడుకుల్ల సురక్షితం, దాచేపల్లి ఉమాశంకర్, సుర్కంటి జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం పిఏసిఎస్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట మండలం సైదాపురం అంజనాపురి కాలనీలో రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని, గోదామును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండల పిఏసిఎస్ ఛైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామలకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో 120 చెరువులను నింపినామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు 54 వేల కోట్ల లబ్ది జరిగిందని, సంక్రాంతి నుండి రైతు భరోసా వస్తుందన్నారు. సన్న వడ్లకు బోనస్ రైతులకు ఎకరానికి 12 లబ్ధి చేకూరిందని, వ్యవసాయ యాంత్రికరణ పథకం పునరుద్ధరణ చేయడం జరిగింది అన్నారు. 15 రోజుల్లో 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ, వానకాలం సీజన్లో 8.84 లక్షల మంది రైతులు నుంచి 10.903 కోట్ల ధాన్యం కొనుగోలు చేసామన్నారు. మిగతా 2లో

### యాదాద్రి ఆలయంలో

# స్వాతి నక్షత్ర పూజలు

## గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : భక్తుల కొంగుబంగారం తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ గిరిప్రదక్షిణలో గురువారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్లు సాగింది. అంతకుముందు దీపాలను వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ద్వారం వద్ద

# ధర్మ సమాజ్ పార్టీ డిఎస్పీకి విజ్ఞాపన పత్రం



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ కుమ్మరుల కులదైవం అయినటువంటి మోల్లమాంబ విగ్రహాన్ని అడ్డుకున్న అగ్రకుల నాయకులు పార్టీలను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేస్తూ కుమ్మరి కులస్తులకు ధర్మ సమాజ్ పార్టీ వారికి అండగా ఉంటుందని మిర్యాలగూడ డిఎస్పీకి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ నిరంతరం విగ్రహ ఏర్పాటులో మీతో పాటు నడుస్తుందని వారికి అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాంబాబు మహారాజు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి జగన్ మహారాజు, జిల్లా నాయకులు రాజశేఖర్, అనుముల మండల అధ్యక్షులు రవి మహారాజు, నిడమనూరు మండల అధ్యక్షులు రమేష్, స్టూడెంట్ వింగ్ జిల్లా నాయకులు సుభాష్, త్రిపురారం మండల నాయకులు నాగరాజ్, మండల నాయకులు కొండల్ పాల్గొనడం జరిగింది.

# పెద్దగట్టు జాతరకు గుడివద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తాం

## సీఎం, జిల్లా మంత్రితో మాట్లాడి జాతరకు 10కోట్ల నిధులకు ప్రయత్నం

## గతంలో హడావుడిగా పనులు చేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిధులు స్వాహా

## టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



చివ్వేంల, మేజర్‌న్యూస్ ః తెలంగాణలో రెండవ అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతరకు ప్రభుత్వపరంగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని, పెద్దగట్టు జాతరకు గుడివద్ద శాశ్వత నిర్మాణాలు చేపడుతామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పటేలం రమేష్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పెద్దగట్టు ఆలయాన్ని సందర్శించి, గుట్టపై పరిసరాలలో జాతర సందర్భంగా చేయవల్సిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దగట్టు ఆలయానికి చైర్మన్‌ను త్వరలోనే నియమిస్తామని చెప్పారు. ఫిబ్రవరి నెల 16 నుండి 20వ తేదీ వరకు జరిగే లింగమంతుల స్వామి జాతరకు మిగతా 2లో

### ప్రజా ఆరోగ్యాలకు తీవ్ర నష్టం కలిగించే

# ఇథానాల్ ఫ్యాక్టరీని ఎత్తి వేసే వరకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి

### తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి రవి




మోతే, మేజర్‌న్యూస్ : ప్రజల ఆరోగ్యాలకు నష్టం కలిగించే ఎన్ఎంకెఇథనాల్ కంపెనీ రద్దు అయ్యేంతవరకు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి రవి పిలుపునిచ్చారు. గురువారం మోతే మండలం సర్వారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో జరిగిన ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ–దాని దుష్ఫలితాలు– ప్రజలపై ప్రభావం"అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ధాన్యాలతో ఉత్పత్తి చేసే ఇథనాల్ కంపెనీని ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా దాని దుష్ఫలితాలను ప్రజలకు వివరించకుండా రావిపాడు గ్రామంలో నిర్మించడానికి ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మోడీ ప్రభుత్వం విచ్చలవిడిగా తెలంగాణలో 30 ఇథనాల్ కంపెనీలకు అనుమతులు ఇవ్వడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజల అభిప్రాయం లేకుండా ఈ ప్రాంతంలో కంపెనీ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేవిధంగా కొమ్ముకాస్తుందని, ప్రజల అభిప్రాయాలను నివృత్తి చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బాధ్యత ఉందన్నారు. ఆహార ధాన్యాల ద్వారా ఇథనాల్ ఉత్పత్తి చేసే విధానాన్ని మానుకొని ఇతర ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఆహార ధాన్యాలను ఉపయోగించడం వలన భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడి పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇథనాల్ ఉత్పత్తికి ప్రధానంగా నీరు కూడా అవసరం ఉంటదని దీనిని పాలేరు జలాలను వాడటం వలన మంచినీరు కొరత, పంటల సాగు కు సాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. భూగర్భ జలాలను పెద్ద పెద్ద మోటార్ల ద్వారా ఈ కంపెనీ వాడుకుంటే ఈ ప్రాంత రైతాంగం, ప్రజలు బోరులపై ఆధారపడి పంటలు పండించే పరిస్థితిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలన్నీ ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు సబ్సిడీలు పైన ఆధారపడి నడుస్తాయని దీనివలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ప్రజలు గుండె నొప్పి, తలనొప్పి,కళ్ళు దురద, కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ కారకాలు, శ్వాసకోస వ్యాధులు లాంటి అనేక నష్టాలు ఉన్నాయని తక్షణమే కంపెనీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కంపెనీ ద్వారా 30 కిలోమీటర్లు పైగా వాసన రావడం మూలంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎలాంటి కాలుష్యం లేకుండా కంపెనీ నడిపించాలని నిబంధనలు ఉన్నాయని ఆ నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ నిర్మాణం చేస్తున్నారని అన్నారు. తక్షణమే కంపెనీని రద్దు చేయాలని కోరారు. ఎన్ఎంకెఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు ఉప్పుల సందీప్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పద్మ, గ్రామ సర్పంచ్ మిక్కిలినేని పురుషోత్తం రావు, ఉప సర్పంచ్ నల్లాల శ్రీను, ఎన్ఎంకె.ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మండారి డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, పేర్ల నాగయ్య, నల్లెడ మాధవరెడ్డి, నారబోయిన వెంకట యాదవ్, ఆవుల నాగరాజు, నకిరేకంటి చిట్టిబాబు, గుండు వెంకన్న, చామకూరి నరసయ్య, కునుకుంట్ల సైదులు, గంట నాగయ్య, గుంజలూరు కోటయ్య, యోగానందం, మేకల గురు కృష్ణ, ఉప్పుల మధు యాదవ్, వీరబోయిన లింగయ్య, మదర్ గౌడ్, యాదవ్, సోమగాని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

సన్న వడ్లు 18, 78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 939 కోట్ల బోనస్ అందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కానుగు బాల రాజ్, కాటబత్తిని ఆంజనేయులు ముక్కెర్ల మల్లేష్, భరత్ గౌడ్, కౌడే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర సంతోష్ రెడ్డికి సన్మానం





మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధి లోని సీనియర్ నాయకులు బొక్క వీర రెడ్డి ఇటీవల 41 రోజుల అయ్యప్ప దీక్ష పూర్తి చేసి శబరి వెళ్లి వచ్చిన సందర్భంగా మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డికి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి తీర్ధ ప్రసాదలు పంపిణి చేసారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రజా ఆరోగ్యాలకు తీవ్ర నష్టం కలిగించేఇథానాల్ ఫ్యాక్టరీని ఎత్తి వేసే వరకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి.

# ప్రతిరోజు శరణు ఘోష, ప్రతి ఇంట్లో అయ్యప్ప శరణు ఘోష

### ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను, సనాత ధర్మాన్ని కాపాడాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతిరోజు అయ్యప్ప శరణు ఘోష, ప్రతి ఇంట్లో అయ్యప్ప శరణు ఘోష కార్యక్రమం గత కొన్ని రోజులుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్నదని అయ్యప్ప గురు స్వాములు తెలిపారు. గురువారం శరణు ఘోషలో భాగంగా ఇండియన్ పెట్రోల్ పంప్ మేనేజర్. సుజాత వీరస్వామి ఇంట్లో అయ్యప్పలు ఉదయము, శరణు ఘోష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిగూడ రోడ్డులోని మాల్ ఇండియన్ పెట్రోల్ పంప్ మేనేజర్ సుజాత వీరస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు మా ఇంటికి రావడం తమ పూర్వజన్మ సుకృతం అని, అయ్యప్ప దీవెనలు మా ఇంటిపై ఉండాలని వారు సంతోషం వ్యక్తం చేశారు. సుజాత వీరస్వామి, సింధు, అలివేలు తిరుపతిరెడ్డి, సరిత సాయినాథ్ గౌడ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు మల్లోజు గణేష్, బి.కోటి, అయ్యప్ప స్వాములు బి.ప్రసాద్, బి.రాజేష్, శివ, మాల్ మౌనిక వస్త్రాలయం నరేష్, గణేష్, అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.

# పెద్దగట్టు జాతరకు గుడివద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇప్పటికే జాతర జరిగే ఆలయాన్ని సందర్శించారని గుర్తు చేశారు. పర్యాటక శాఖ తరపున తాను గుట్ట అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలను కలిసి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరినట్లు వివరించారు. జాతరకు చేయవల్సిన ఏర్పాట్లపై సీఎంతోతో పాటు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డిలతో మాట్లాడినట్లు చెప్పారు. గతంలో బిఆర్ఎస్ పాలనలో గుట్ట వద్ద జాతర సమయంలో నిధులు మంజూరు చేసి, హడావుడిగా కొన్ని పనులు చేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ నిధులు స్వాహా చేశారని ఆరోపించారు. గుట్టపైకి వాహనాలు వెళ్లడానికి రోడ్డు నిర్మాణం చేస్తామని చెప్పారు. గుట్టపైన భక్తులు రాత్రిపూట నిద్ర చేయడానికి కమ్యూనిటి హాల్ నిర్మాణం చేస్తామన్నారు. దేవాలయం పైన పూజార్లు నివాసం ఉండేలా రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణం చేస్తామని, భక్తులకు మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్ షఫిఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్, ఫరూక్, రమేష్ నాయుడు, ధర్మానాయక్, బైరబోయిన శ్రీనివాస్, సైదిరెడ్డి, వల్ధాసు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్ర పూజలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి, యాదగిరిశుడి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవార్లకు అష్టోత్తర శతఘటాభిషేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్ రావు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆలేరు నియోజకవర్గం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరబాల దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన కర్రె ప్రవీణ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : 10వ సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ నలుగురు పుత్రుల త్యాగాలను స్మరించుకోవడం వీర్ బాల్ దివస్ ఉద్దేశ్యం. 1705లో చమ్కౌర్ సాహిబ్ యుద్ధంలో మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ సాహిబ్జాదీలుగా పిలుచుకునే నలుగురు యువరాజులు అమరులయ్యారు. వారి త్యాగాలను స్మరిస్తూ గురువారం యాదగిరిగుట్ట పటంలో భారతీయ జనతా పార్టీ వీర బాల దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పట్టణంలో అధ్యక్షులు కర్రే ప్రవీణ్ ఆధ్వర్యంలో వీరా బాల దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల రెడ్డి పాల్గొని వీరు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, శివరాత్రి శ్రీశైలం, బండకింది సాయికుమార్, వల్ల వంగ శ్రీకాంత్, సుదగాని శివ, ఆకుల దేవేందర్ ముదిరాజ్, భోగా అజయ్, బొమ్మ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న బ్రాహ్మణ సమ్మేళనం విజయవంతం చేయాలి

### శిరీప్రగాఢ శ్రీనివాస్ శర్మ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 29 ఆదివారం రవీంద్ర భారతి, హైదరాబాద్ నందు బ్రాహ్మణ ఆఫీషల్స్, ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్రాహ్మణ మహా సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణా రావు విజ్ఞప్తి చేశారు. నేడు రామగిరిలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలిపారు. రాష్ట్రంలోని బ్రాహ్మణ బంధువులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంచనపల్లి రాజేంద్ర ప్రసాద్, జిల్లా అధ్యక్షులు సిరిపరగడ శ్రీనివాస శర్మ, జిల్లా కోశాధికారి రంగరాజు జగదీష్ శర్మ, గాదె మురళీ, సుదర్శన చార్యులు, చరణ్ శర్మ, రామరాజు శరత్, నేవర్సు నీరాజ, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుడు మృతి



తిరుమలగిరి డిసెంబర్ 26 మేజర్ న్యూస్:- తిరుమలగిరి మండల కేంద్రంలోని వెలిశాల గ్రామంలో కల్లుగీత కార్మికుడు తాటిచెట్టు పై నుండి పడి మృతిచెందిన సంఘటన చోటు చేసుకున్నది.వివరాల్లోకి వెలితే వెలిశాల గ్రామానికి చెందిన గడ్డం చిన్న వెంకన్న (53) మంగళవారం వృతి రిత్య కల్లుగీయడానికి తాటి చెట్టి పైకి ఎక్కాడు ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడటంతో తలకు బలమైన తీవ్రగాయాలు కావడంతో హుటాహుటిన ప్రైవేటు అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి వెంకన్న మృతి చెందినట్లు బందువులు తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు,కూతురు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# చికిత్స పొందుతూ చిన్నారి మృతి



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం రేణిగుంట విషాదం చోటుచేసుకుంది. ఈనెల 20న ప్రమాదవశాత్తు పొయ్యి వద్ద గాయపడిన చిన్నారి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. గ్రామానికి చెందిన ఎర్ర పరమేష్ –స్వప్నలకు ముగ్గురు కుమార్తెలు. రెండవ కూతురు ఎర్ర సాక్షిత (3) సంవత్సరాలు ప్రమాదవశాత్తు కట్టెల పొయ్యి వద్ద నిప్పు అంటుకుని తీవ్ర గాయాలైన బాలికను హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆరు రోజుల పాటు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడిన బాలిక గురువారం మృతి చెందింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తె చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తండ్రి పరమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మైసయ్య తెలిపారు.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి




సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుఆమర్, జె యాకయ్య, కె అరుణ భారతి, జి వెంకటయ్య, ఎన్ నాగేశ్వరరావు, బి ఆడం, బి రమేష్, సిహెచ్ రమేష్, డి లాలు, కె పాండురంగచారి, ఎం రవీందర్, ఎన్ సాంబయ్య, డి శ్రీనివాస చారి పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

భువనగిరి, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు ఏర్పాట్లు పూర్తి చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది. మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణంలో నిర్వహించుకోబోతున్నాం. ఇందులో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మందికి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. వివక్షతకు తావు లేకుండా పారాక్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కపోటీలో మరో ప్రత్యేకత ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు.

# రషీద్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జక్కుల నర్సింహా




వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామ పరిధిలోని మత్స్యగిరి గుట్ట కు చెందిన మొహ్మద్ రషీద్ నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు అరూరు మాజీ ఉపసర్పంచ్ జక్కుల నరసింహ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి తండ్రి జక్కుల లక్ష్మయ్యా చేతుల మీదుగా రషీద్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అంద జేశారు.ఈ కార్యక్రమంలో సుంకి అజిత్,సుంకి ఆనంద్,పండాల గణేష్,కోళ్ల సోములు,కాల్వ నాగేష్ పులిపలుపుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగిడి మనోహర్ రెడ్డిని కలిసిన రెడ్డిబావి బిజెపి నాయకులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ మండలంలోని రెడ్డిబావి(గుండ్లబావి) గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు గ్రామ రోడ్డు సమస్య పై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డిని వారి నివాసంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి 65 గుండ్లబావి, రెడ్డి బావి గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉందని రోడ్డుపై పలుమార్లు ప్రమాదాలు జరుగుతన్నాయని రోడ్డు దాటడం ఇబ్బందికరంగా ఉందని వారికి తెలిపారు. ఈ సమస్యపై వెంటనే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి అండర్ పాస్ వేయస్తామని హామీ ఇచ్చారు అని బూత్ అధ్యక్షులు నందగిరి వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల తిరుపతి రెడ్డి, నందగిరి యాదగిరి గుండ్లపల్లి రాంప్రసాధ్, మదగోని రవీణ్, పాల్గొన్నారు.

# ఆర్ఎంపిల సమస్యలను అసెంబ్లీలో పరిష్కారం చేస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఆర్ఎంపిల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం కార్యాలయంలో నల్లగొండ 18వ వార్షికోత్సవ వ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రజలకి అన్ని విధాలుగా సహాయపడేలా పని చేయాలి కానీ డబ్బుల కోసం పనిచేయకూడదు అన్నారు. జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ కొంతమంది ఆర్ఎంపీలు అతిక్రమించి వైద్యం చేస్తున్నారని నా దృష్టికి వచ్చింది అలాంటివి చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవు కేసు నమోదు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ భాస్కర్ అశ్విని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు దాసోజు సత్యనారాయణ చారి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎండి మునీర్,గొల్లపల్లి శ్రీనివాస్ రాజు, గుణగంటి రాజశేఖర్ రావు, వనం యాదగిరి, వెంకన్న, బ్రహ్మాచారి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు గౌడ్, కృష్ణారెడ్డి, మహమ్మద్ నజీరుద్దీన్, మారోజు మదనాచారి, యాదగిరి, లలిత, విజేందర్ రెడ్డి, మణికుమార్, వెంకటాచారి, ప్రభుదాస్ శ్రీశైలం, ధర్మచారి, జహంగీర్, శివరాం, గాదె నరసింహ, ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచినటువంటి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని తీన్మార్ మల్లన్న టీం మోత్కూరు మండల కో కన్వీనర్ చేడే ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం పుణ్యమా అని ఈరోజు కేంద్రమంత్రిగా, ఎంపీగా పదవి అనుభవిస్తూ నిండు పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచినటువంటి అమీషాకు బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనుకుంటే ఆయన కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించి ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి



చౌటుప్పల్.మేజర్ న్యూస్.ః చౌటుప్పల్ మండలంలోని ధర్మోజీగూడెం గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు సామిడి లింగారెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి, బోనకుర్తి హరికృష్ణ లు చౌటుప్పల్ కేంద్రంలోని లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకోండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కొంత బుచ్చిరెడ్డి, ఐతరాజు లింగస్వామి, శంకర్, విజయచారి, స్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే ఖబర్దార్

## కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెడితే ఊరోకొం

## ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇటీవల మూటకొండూర్ మండలంలో యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మాన సభలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఫోటో లేకుండా సభలో ఫ్లెక్సీ పెట్టి కుటుంబం లాంటి కాంగ్రెస్ పార్టీలో కొందరు స్వార్థ రాజకీయలకోసం పార్టీ పేరు ను బదనాం చేస్తున్నారని పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేసే వారిని సహించేది లేదని హెచ్చరించారు ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆలేరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రోటోకాల్ పాటించని వారు ఎంతటి వారైన ఊపేక్షించేది లేదన్నారు బిసి బిడ్డ బడుగు బలహీన వర్గాల నేత ఆలేరు అభివృద్ధి ప్రదాత బీర్ల ఐలయ్యకి కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి మొట్టమొదటిసారి భారీ మెజార్టీతో గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్‌గా నియమించిందని అలాంటిది కొందరు నాయకులు ఓర్వలేకనే పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగిస్తూ ఇలా పనికిమాలిన చర్యలు చేపడుతున్నారు ఇకనైనా మేల్కొని బడుగు బలహీన వర్గాల నేత బీసీ బిడ్డను పార్టీ దిశ నిర్దేశాలను గౌరవించి ప్రోటోకాల్ గాని ఏదైనా పాటించవలసిందిగా తెలుపుతున్నాం మరోసారి పునర్వతమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆదివారం జరిగిన సన్మాన సభలో నాయకులపై షోకాస్ నోటీసు జారీ చేస్తామని తెలిపారు మంగ కిరణ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యాత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్ గౌడ్, అందె అఖిల్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్రే అజయ్ కుమార్, పర్రె రమేష్, మూట కొండూరు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు, నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ బుగ్గ మహేష్, సతీష్, బాలరాజు చరణ్, రాహుల్, నర్సింగరావు పాల్గొన్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం

## – కూర వెంకటేష్

భువనగిరి, మేజర్‌న్యూస్ : సింగన్నగూడెం చౌరస్తా వద్ద అండర్ పాస్ నిర్మాణానికి సహకరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం కూర వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగేళ్లపల్లి రవి, ప్రమోద్, బర్రె జాంగిర్, పాల్గొన్నారు. అనంతరం భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి అభివృద్ధికి మారుపేరైన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సింగనగూడెం ప్రజల కోరిక మేరకు మరియు భువనగిరి పట్టణ ప్రజల కోరిక మేరకు సింగన్నగూడెం బైపాస్ వద్ద అండర్పాస్ నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపినారు. రాబోయే రోజులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భువనగిరి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి.రాములు, నక్కల ఆదినారాయణ, తాడూరి నరసింహ, బొంతల నర్సింగ్, వెలుగొండ కిషోర్, రాసాల సాయి, రాజు, పసుపులేటి సంతోష్, కూర శ్రీనివాస్, కొత్త శేఖర్, ఎండి యాకూబ్, బర్రె నరేష్, భువనగిరి వెంకటరమణ, పిట్టల బాలరాజు, ఎండి లైక్, మహిళా పట్టణ అధ్యక్షురాలు స్వాతి, మహిళా నాయకులు పాల్గొన్నారు.



# నిజాయితీని చాటుకున్న గుట్ట డిపో కండక్టర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం యాదగిరిగుట్ట డిపోకు చెందిన టిజిఆర్-3 సర్వీస్ బస్సులో మహబూబాబాద్ జిల్లా కేసముద్రంకు చెందిన ఎన్.ఉపేంద్ర మొబైల్ నెం.8367358540 మహిళా ప్రయాణికురాలు ఘటకేసర్ నుండి జూబ్లీ బస్సు స్టేషన్‌కు వెళ్లి బస్సులో తన బ్యాగ్ ను మర్చిపోయి దిగి వెళ్లి పోయినది. బ్యాగ్‌ను గమనించిన యాదగిరిగుట్ట డిపో కండక్టర్ సి.హెచ్.రమేష్, ఇ.175193 అట్టి బ్యాగ్‌ను బద్రపరిచి డిపోలో అందజేసినారు. అట్టి బ్యాగ్‌లో రూ.1,50,000/- నగదు. 2 జతల వెండి పట్టా గొలుసులు, అధార్ కార్డ్, పాన్ కార్డు, రేషన్ కార్డ్ లు కలవు. ఇట్టి బ్యాగ్ ను సంబంధిత మహిళకు డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, డిపో భద్రతా సిబ్బంది సమక్షంలో అందజేసినారు. ఈ విధముగా బస్సులో మరిచిపోయిన బ్యాగ్‌ను, లక్ష యాభై వేల రూపాయల నగదు ఇతర విలువైన పత్రాలను తనకు భద్రంగా అందజేసినందుకు మహిళా ప్రయాణికురాలు డిపో ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేసినది.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ రిటైర్డ్ ఉద్యోగస్తుల భవన్ నందు హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు కుమారుడు కీర్తిశేషులు దోరేపల్లి తరుణ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ప్రథమ వర్ధంతి సందర్భంగా దొరపల్లి తరుణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ల సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వర్రవెంకటరెడ్డి, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు నల్లగొండ సుధాకర్, అన్నపాక శ్రీనివాస్, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం,అంజద్ ఖాన్, హాజరి గూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ జలీల్, సి.కె.రమేష్, మండల ముస్లిం మైనార్టీ నాయకులు మక్బూల్, హాలియా మున్సిపాలిటీ బి.ఆర్.యస్ నాయకులు మీసాల అంజయ్య, తెలంగాణ ఉద్యమ నాయకులు మధు సుదన్ రెడ్డి, కొట్టల శ్రీను పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రవీంద్ర



వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రానికి చెందిన గొలుసుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు మృతిని కుటుంబ సభ్యులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటిపాముల రవీంద్ర పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గొలుసుల దుర్గయ్య ఆలకుంట్ల యాదగిరి కలుకూరి నరసింహ గుంజ మహేష్ గొలుసుల చిన్న దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని గురువారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు.సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు, వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# వృద్ధుడు పెంటయ్య 20 యేళ్ల కళను నెరవేర్చిన ప్రభుత్వ విప్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించిన వృద్ధుడు భిక్షాటన చేస్తున్న పెంటయ్యకు గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో వారి ఆదేశాల మేరకు యాదగిరి గుట్టలో తలనీ లాలు సమర్పించి పునర్జన్మ కల్పించడం జరిగింది. అనంతరం శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి వారి దివ్యదర్శనం ఆ పెంటయ్యకు కల్పించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే చాలా ఏళ్లుగా హైదరాబాద్‌లో భిక్షాటన చేస్తూ అలా వెంట్రుకలు పెంచుకొని అందవికారంగా ఉన్న పెంటయ్య అనే వ్యక్తి హైదరాబాద్‌లో తిరుగుతుండగా మాతృ దేవోభవ అనాధ ఆశ్రమం గిరి హక్కునా చేర్చుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్య కోరిక తీర్చలని ఓ వీడియో చేయగా దాని చూసి చెల్లించి పోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం ఉదయం అతనికి దర్శన భాగ్యం కల్పించి ఆయన కోరికను తీర్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ సందర్భంగా మాతృదేవో భవ అనాధ ఆశ్రమం గిరి మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన బీర్ల అయిలయ్యకి, ఆలయ అధికారులు డీఈఓ డి.భాస్కర్ శర్మ, ఏఈఓ రఘుకు మాతృదేవోభవ అనాధ ఆశ్రమం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణ కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జెండాను సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్ ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతా మన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సిపిఐ జెండా మాత్రమేనని అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అందులో అనేక త్యాగధనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని ఉనికిపుచ్చుకొని ముందుకు నడవాలని ఓట్లు, సీట్లు ఎత్తులచిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా కులమతలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడేది పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి కె.రమేష్, యు.శ్రీనివాస్, కుమార్, భాస్కర్ షేక్ రెహమాన్, నాగరాజు, మోషిన్ ఎస్కే జానీసట్టు పార్వతి, అంజమ్మ, స్వాతి, గోప్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం :** భాతర కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు






పూర్తి చేసుకొని సందర్భంగా నారాయణపురం మండల కేంద్రంలో మహా ప్రదర్శన ర్యాలీతో సిపిఐ పార్టీ శతాబ్ది వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శన ర్యాలీలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. మహా ప్రదర్శన ర్యాలీ ముగింపు సందర్భంగా స్థానిక చౌరస్తాలో ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ పార్టీ పాల్గోన్నదని గుర్తు చేశారు. పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించడమే కాకుండా నిరుపేదలకు భూమిని పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అని అన్నారు. ఈ నెల 30న నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు సిపిఐ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ మహా ప్రదర్శన ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీవివాస్, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, పొట్ట శంకరయ్య, మంచాల జంగయ్య, రెహమన్, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** త్యాగాల చరిత్ర పోరాటల చరిత్రని ఎర్రజెండాదని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని



యాదగిరిరావు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాల్ కేంద్రంలోని సిపిఐ 100 వసంతాల సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందని తెలిపారు. శతజయంతి ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 30న నల్గొండలోని ఎన్జీ కళాశాల ఆవరణలో లక్ష మందితో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మున్సిపల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు వెంకటేష్, రెహమాన్, రాములు, సుధాకర్, నర్సింహ్మా, అంజయ్య పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** 100వ వసంతాల సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో




సిపిఐ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు కోట రామస్వామి ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రాజారామ్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 ఆవిర్భవించిన సిపిఐ, భారతదేశ స్వతంత్రం కొరకు, బ్రిటిష్ సామ్రాజ్య వాదులను, తరిమి కొట్టేందుకు, స్వతంత్ర పోరాటంలో, ముందుండి పోరాడిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి, నిజాం నవాబును, ఈ దేశం నుండి పార దోలి, ఎన్నో గ్రామాలకు, విముక్తి కల్పించి, 10 లక్షల ఎకరాల భూమిని, పేదలకు పంచిన ఘనమైన చరిత్ర, సిపిఐకి ఉందని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు, కార్మికులు, కర్షకులు, పేదల పక్షాన, నిరంతరం 99 సంవత్సరాలుగా పోరాటం కొనసాగిస్తున్న ఏకైక పార్టీ, సిపిఐని, ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో, సీపీఐ మండల కార్యదర్శి పాల్వాయి పున్నయ్య, బి.సతీష్ ఎల్లయ్య నరసయ్య నజీర్ రమేష్ వెంకన్న, సురేష్, సత్యం, ఆంధ్రయ, శీను, బిక్షం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి నేటికీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ పాల్గొని వారు మాట్లాడుతూ 1917లో రష్యాలో జరిగిన మహా విప్లవం స్ఫూర్తితో మన దేశంలోని యువకులు ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు నిర్ణయించి,1925 డిసెంబర్ 26న మన దేశంలో కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగిన వారు దేశ నలుమూలల నుండి కాన్పూర్‌లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారు.ఆనాటి నుండి నేటి వరకు దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి ఎన్నో త్యాగాలు చేసి కార్మిక కర్షక శ్రమజీవుల కొరకు ఎన్నో మహాతర పోరాటాలు సుదీర్ఘమైన పోరాటాలతో స్వతంత్రం తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్లో పనిచేసింది తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా హైదరాబాద్ సంస్థాన రాచరిక ప్యూడల్ పాలన బద్దలుకొట్టి భారత యూనియన్ లో వీలినం చేయటంలో ప్రధాన పాత్ర వహించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగోని సత్యనారాయణ సీనియర్ నాయకులు ఎలగందుల



అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చలగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుఫల అభిలాష్, వలిగొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మండల కౌన్సిల్ సభ్యులు నరిగే యాదయ్య సల్వాద్రి రవీందర్, మచ్చ లక్ష్మీనారాయణ మేడి దేవేందర్ నార్కట్పల్లి మచ్చగిరి బత్తుల బిక్షపతి బుర్ర మల్లేశం, పట్టే వీరయ్య పాల్గొన్నారు.

**సూర్యాపేట :** పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని




సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 100వ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న భారతదేశంలో కాన్పూర్లో ఎందరో మేధావులచే పార్టీ ఆవిష్కరించబడిందని గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్ర్యం కొరకు బ్రీటీష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టేందుకు ముందుండి పోరాడిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి నిజాం నవాబును ఈ దేశం నుండి పారదోలి, ఎన్నో గ్రామాలకు విముక్తి కల్పించి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనమైన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కార్మికులు, కర్షకులు, పేదల పక్షాన నిరంతరం 99 సంవత్సరాలుగా పోరాటం కొనసాగిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీదని కొనియాడారు. మలిదశ ఉద్యమంలో సిపిఐ ముందుండి పోరాటాల ద్వారా తెలంగాణ సాధించేందుకు కృషి చేసిందన్నారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశంలో వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో నరేంద్రమోడీ బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక, మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవల్సిన తక్షణ కర్తవ్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉస్తెల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, గుగులోత్ రాజారాం, ఉప్పునూతల కోటమ్మ, నిమ్మల ప్రభాకర్, రాంరెడ్డి, పెంద్ర కృష్ణ, ఎడెల్లి శ్రీకాంత్, ఎండి పాషా, దంతాల పద్మరేఖ, కప్పల రాము, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐస్‌క్రీమ్ హౌస్‌ను ప్రారంభం చేసిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని 22వ వార్డు రెహమత్‌నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది ఐస్ క్రీమ్ హౌస్‌ను నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, ఇబ్రహీం, మాతంగి సత్యనారాయణ, బాబా తదితరులు పాల్గొన్నారు.

# అలుగుబెల్లి భాగ్యమ్మ మృతికి నివాళులు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృమూర్తి అలుగుబెల్లి భాగ్యమ్మ పార్థివదేవానికి నివాళులు అర్పించిన టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, నాగమణి, విఓటిటి సంపాదకులు మాణిక్ రెడ్డి నల్లగొండ జిల్లా కమిటీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు.

## ఘనంగా పరుచూరి రామకోటేశ్వరరావు, కొత్తపల్లి గీత తనయుడు అభినయ్ తేజ్ వివాహ మహోత్సవం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : పరుచూరి రామకోటేశ్వరరావు, కొత్తపల్లి గీత దంపతుల తనయుడు అభినయ్ తేజ్, మాధవి, కోటపాటి సీతారామరావు పుత్రిక అక్షత వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఫిల్మ్ నగర్ జేఆర్ సీ కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలో కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. డిసెంబర్ 25వ తేదీ బుధవారం రాత్రి 12.37 నిమిషాలకు సుముహూర్తంలో అభినయ్ తేజ్, అక్షత

### హాజరైన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

వేదమంత్రాల సాక్షిగా వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. అభియన్ తేజ్, అక్షత వివాహ వేడుకలో అతిథులుగా కేంద్ర న్యాయశాఖ మంత్రివర్యులు అర్జున్ రామ్ మేఘ్వాల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు హెూంమంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, రుడా(రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ పురంధేశ్వరి, విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జీసీసీ ఛైర్మన్ శ్రవణ్ కుమార్, బీజేపీ నాయకులు లక్ష్మణ్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, రచయిత, ఎంపీ విజయేంద్రప్రసాద్, యాక్టర్స్ వడ్డే నవీన్, తరుణ్, శ్రీకాంత్, నవీన్ చంద్ర, శివ బాలాజీ, డైరెక్టర్స్ దశరథ్, హరీశ్ శంకర్, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## మీటుయూ ... ఫ్రెష్ మీట్ ఫ్రమ్ యువర్ ఫేవరెట్ లోకల్ మీట్...

- స్ట్రెయిట్ టూ యువర్ డోర్...
- ఆన్ లైన్ బిజినెస్‌ను ప్రారంభించిన యువకులు
- ఉద్యోగం కోసం నిరీక్షించకుండా
- స్వయం ఉపాధితో యువత కొత్త ఆలోచనలు..





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉద్యోగం కోసం నిరీక్షించకుండా, స్వయ ఉపాధి రంగాలను ఎంచుకోవాలనే మంచి ఆలోచనలతో కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు...ఈ యువకులు. మల్కాజిగిరి కి చెందిన జి.సాయిత్ తన స్నేహితులతో కలిసి మీటు ఫ్రెష్ మీట్ ఫేవరెట్ లోకల్ స్టోర్, స్ట్రెయిట్ టూ యువర్ డోర్ అనే కాన్సెప్ట్ తో ఆన్ లైన్ వ్యాపారం ప్రారంభిం చారు. ఆన్ లైన్ లో ఎగ్స్, ఫ్రెష్ చికెన్ బుక్ చేసిన కస్టమర్లకు వెంటనే డోర్ డెలివరీ (చార్జి లేకుండా) చేస్తారు. అది కూడా మార్కెట్ రేటుతోనే వారు అర్డర్ ఇచ్చిన వాటిని ఇంటి ముంగిటనే అందించాలనే సరికొత్త ఆలోచన తో ఈ మిత్ర బృందం ఆన్ లైన్ బిజినెస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిత్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగు ణంగా ప్రజలు రకరకాల పనులతో బిజీ షెడ్యూల్స్ తో ఉండడంవల్ల, ఆన్ లైన్ లో ఆర్డర్ ఈజీగా మారింది. అర్డర్ ఇచ్చిన, కొద్ది నిమిషాల్లోనే ఎగ్స్, చికెన్ డెలివరీ అందుకోం డి అనే ఆలోచనతో మీటు అనే ఆన్ లైన్ ను తాము ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విని యో గదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన, ఫ్రెష్ చికెన్ ను ప్రజలకు అందించాలనే దృక్పథంతో మల్కాజిగిరి ప్రాంతంలో ఇది ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. యాప్ స్టోర్, గూగుల్ ద్వారా స్కాన్ చేసి వినియో గదారులు కోరుకున్నవి మీటు నుండి పొందవచ్చునన్నారు. మల్కాజిగిరి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఫ్రెష్ చికెన్ ను ఆర్డర్ చేసుకుంటే, డోర్ డెలివరీ కు ఎలాంటి అదనపు అమౌంటు తీసు కోకుండా చికెన్ ను కస్టమర్లకు అందించడం జరుగుతుందని సాయిత్ తెలిపారు.

## బానుప్రకాశ్ కవిత్వం ఆవిష్కరణ

ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :అవధాని అవుసుల భాను ప్రకాష్ రచించిన 'కశ్వి' శ్రమజీవుల చెమటకావ్యం ఆవిష్కరణోత్సవం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా విచ్చేసిన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వృత్తులను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. 23 వృత్తులపై, ఆయా వృత్తికారుల శ్రమ జీవన సౌందర్యం వర్ణించేలా భాను ప్రకాష్ రచించిన కశ్వి కావ్యం ఉందని ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య టి గౌరీ శంకర్ మాట్లాడుతూ కశ్వి కావ్యం శ్రమజీవుల కడగండ్లను, వృత్తుల ఘనతను వర్ణించేలా ఉందని ప్రశంసించారు. కశ్వి కావ్యాన్ని ప్రముఖ గీత రచయిత, మౌనశ్రీ మల్లిక్ సమీక్ష చేస్తూ శతాబ్దాల సాహిత్యాన్ని తరచి చూసినా, అన్ని వృత్తులను వర్ణిస్తూ రాసిన మరొక కావ్యం లేదని ఇప్పుడు కశ్వి ఆ స్థానాన్ని భర్తీ చేసిందని కొనియాడారు. అన్ని వృత్తులను, వారి సాదకబాదకాలను ను కవితలుగా మలచిన భాను ప్రకాష్ ను అభినందించారు. కశ్వి కావ్యం శ్రమజీవుల చెమటకు దర్పణం అని, సకల వృత్తుల సమిష్టి సంఘటనమే సమరసత అని అప్పాల ప్రసాద్ పేర్కొన్నారు.కశ్వి కావ్యంలోని కవితలన్నీజీవన వృత్తులను వర్ణించే కవితలని, ఇవి చక్కని ఉపమానాలతో, ఆధునిక కవితా శిల్పంతో ఉన్నాయని కాంచనపల్లి అభివర్ణించారు. కశ్వి కావ్యకర్త అవుసుల భాను ప్రకాష్ మాట్లాడుతూ ఆధునిక సమాజానికి వృత్తుల పట్ల ఏమాత్రం ఆదరణ పెరిగినా, శ్రమైక జీవన సౌందర్యాన్ని గుర్తించినా, తన కావ్యానికి ధన్యత దక్కినట్టేనని పేర్కొన్నారు. మరొక అతిథి దాస్యం సేనాధిపతి



మాట్లాడుతూ పద్యం అద్భుతంగా రాసే భాను ఇప్పుడు వచన కవితల సేద్యం చేయడం శుభపరిణామమని కొనియాడారు. కశ్వి ఆవిష్కరణలో భాగంగా కవి సమ్మేళనం, శ్రీ విశ్వభారతి పురస్కార ప్రధానోత్సవం జరిగింది. 25 మంది కవులు శ్రమసంస్కృతిని తెలుపుతూ కవితల గానం చేశారు. కవిత్వ సేద్యం చేస్తూ కులవృత్తులను బ్రతికిస్తున్న ఆరుగురు ప్రముఖ కవులకు శ్రీ విశ్వభారతి పురస్కారాలు అందించారు. పురస్కారాలు పొందిన వారిలో వనపట్ల సుబ్బయ్య, గజ్జల రామకృష్ణ, దాసోజు కృష్ణమాచార్య, చాకలి భూమయ్య, వడ్ల వీరాచారి, కమ్మరి శ్రీనివాసాచారి, కుమ్మరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. కశ్వి సాహిత్య కార్యక్రమం ఆద్యంతం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో, శ్రీమతి పద్మజారాణి, కవయిత్రి కొండపల్లి నిహారిణి, రామకృష్ణ రాజు, విశ్వపతి, భూమయ్, జ్యోత్స్న, పద్మప్రియ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ర రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం రేవంత్ రెడ్డి సైన్యం వ్యవస్థపాక అధ్యక్షులు పీఆర్ నాయుడు ఆధ్వర్యంలో రమ్య గ్రౌండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా ఉండి వారి అభివృద్ధి లక్ష్యంగా వేం నరేంద్ర రెడ్డి ముందుకు సాగారని అన్నారు. అంతటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నళినికాంత్, మణి గౌడ్, లడ్డు సాయి,114డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రంగస్వామి, కార్యదర్శి భార్గవ్, శివ, సతీష్ తదితరులు పాల్గున్నారు.

## సురభి డ్యాన్స్ ఫెస్టివల్‌కు దరఖాస్తుల ఆహ్వానం ...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శ్రీసురభి అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 29న రోజంతా ఉ.10గం. ల నుండి సా.10గంటల వరకు '10వ సురభీస్ ఇంటర్నేషినల్ మ్యూజిక్ ,డ్యాన్స్ అవార్డు ఫెస్టివల్'ను నిర్వహిస్తున్నారు. కవాడిగూడ ఓల్డ్ కల్పనా థియేటర్ వద్దగల సీజీఓ టవర్స్‌లో ఈ వేడుక జరుగనుందని అకాడమీ డైరెక్టర్ డా.సురభి లక్ష్మీశారద ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. సురభి గురు ప్రజ్ఞా అవార్డులు టీచర్స్‌కు, సురభి ప్రతిభా అవార్డులు స్టుడెంట్స్‌కు అందజేస్తామన్నారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు9441618937 నెంబర్‌కు సంప్రదించాలని సురభి కోరారు.

## 'జానపద కళాకారులకు అన్ని సాంస్కృతిక శాఖలు కార్యక్రమాలు ఇవ్వాలి' : డా.కేవీ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 33 జిల్లాల సంఘం అధ్యక్షకార్యదర్శులను సత్కరించారు. ఈ వేడుకలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి, దాత ,సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు, తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఛైర్మెన్ డా.అలేఖ్యాపుంజాల, తెలంగాణరాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ డా.వెన్నెల గద్దర్, 33జిల్లాల కళాకారులు పాల్గొన్నారు. డా.కేవీ ఈ సందర్భంగా మాట్లాడుతూ జానపద కళాకారుల అకాడమీని ప్రభుత్వం ఏర్పాటుచేయాలని సూచించారు. తమ శాఖల ద్వారా అర్హులైనకళాకారులకు పని కల్పించేలా కార్యక్రమాలను ఇవ్వాలని అలేఖ్య, వెన్నెల గద్దర్‌ను కోరారు. తెలంగాణ సాంస్కృతికశాఖ, దేవాదాయ శాఖసైతం చొరవ చూపితే రాష్ట్రంలోఉన్న కళాకారులకు ఉపాధి కి ఆసరా అవుతుందన్నారు.సారిపల్లి ఆధ్వర్యంలో కళాకారులకు ప్రతినెల ఆర్థిక సహకారం ఇవ్వడం గొప్పదాతృత్వమని కేవీ కొనియాడారు.

## రెసోనెన్స్ విద్యార్థుల అంతర్జాతీయ ప్రతిభ



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: రెసోనెన్స్ గ్లోబల్ క్యాంపస్ విద్యార్థులు ఎస్ఏటీ, ఐఈఎల్టీఎస్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఎస్ఏటీలో అభిజ్ఞ ముక్క 1540/1600 స్కోర్ సాధించగా, ఐఈఎల్టీఎస్‌లో అభిజ్ఞ ముక్క మరియు కైలాష్ నందన్ బీ 8/9 స్కోర్ సాధించారు. మాదాపూర్ గ్లోబల్ క్యాంపస్ విద్యార్థులు MIT, హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి అర్హత సాధించారు.రెసోనెన్స్ గ్లోబల్ క్యాంపస్, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు ప్రత్యేక శిక్షణతో విద్యార్థులను అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తోంది. ఈ విజయాలు రెసోనెన్స్ విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్ర రావు తెలిపారు.



మాజీ సీఎల్పీ నాయకులు కీర్తిశేషులు పి జనార్దన్ రెడ్డి 17 వ వర్ధంతిని పురస్కరించుకొని పి. జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.జె.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పి విజయ రెడ్డి గురువారం నుంచి మూడు రోజుల పాటు (26,27,28 డిసెంబర్ 2024) ఈద్గా గ్రౌండ్ ఎమ్మెస్ మక్త ఖైరతాబాద్ లో ఏర్పాటుచేసిన పి.జె.ఆర్ మెమోరియల్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కార్యక్రమం లో నాయకులు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# సీపీఐ పార్టీ ఘనమైన చరిత్ర కలది : పాలబిందెల శ్రీనివాస్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సీపీఐ పార్టీ ఘనమైన చరిత్ర కలదని, పెట్టు బడిదారులకు, భూస్వాములకు, దొరలకు, గుండాలకు వితిరేకంగా పోరాడిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీదని సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ గుర్తు చేశారు. గురువారం బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద అలాగే నిజాంపేట్ రాజధాని స్కూల్ వద్ద భారత కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక శతబ్ది ఉత్సవాలు సీపీఐ నిజాంపేట్ శాఖ కార్యదర్శి ఆశీ యాదయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరమయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అధితిగా సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, సీపీఐ నాయకులు జగన్నాధం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925 డిసెంబర్ 26 ఉత్తరప్రదేశలోని కాన్పురులో అధికారికంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదలు, కార్మికులు, కర్మకుల, పక్షాన భారత దేశంలో నిలబడిన ఒకేఒక పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని అన్నారు. మన దేశానికి స్వాతంత్రం రాకముందే బ్రిటిష్ పాలకులు కన్పూర్ లోని మీరట్లో కుట్రపన్ని 33 మంది కమ్యూనిస్టులపై కేసులు పెట్టి జైలు శిక్ష విధించారని అన్నారు. గతంలో పెట్టుబడిదారులు టాటా, బిర్లాలకు ప్రస్తుతం ఆధాని, అంబానీ పెట్టుబడిదారి విధానాలకు వెతిరేకంగా పోరాటం చేసిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ అని అన్నారు. ఈ భారత కమ్యూనిస్ట్ పార్టీ చరిత్ర అంత త్యాగలతో కూడుకున్న చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీదని అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్రరాజేశ్వరావు, కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ అజయ్, కామ్రేడ్ బసవ పున్నయ్య, ఇప్పుడు వున్నా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఇలాంటి మహా నాయకులు అనేక త్యాగాలు చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నీబంచ్చున్ దొర నీకాళ్లు మొక్కుతా అనే దొరల పెత్తందారుకి వ్యతిరేకంగా బందుకులు చేతిలో పట్టి పోరాడిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీకి వుందని అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీని లేకుండా చేయాలనీ పెట్టుబడిదారులు అనేక మంది ప్రయత్నలు చేశారు కానీ కమ్యూనిస్ట్ పార్టీ భూమి, ఆకాశం ఉన్నని రోజులు అజయంగా ఉంటుందని అన్నారు. పోరాడితే పోయేదిమిలేదు బానిస సంకెళ్లు తప్ప అని నినాదని సాకారం చేసేవిధంగా పేద ప్రజలని, కార్మికులను కర్షకులను, రైతులను, మహిళలను అనేక సంఘాలను సమీకరించి భవిషత్తు పోరాటాలు భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరడం జరిగింది. అనంతరం నిజాంపేటకు సంబందించిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ జగన్నాధం, కామ్రేడ్ వెంకటరమయ్య, కామ్రేడ్ బ్రహ్మనందం, కామ్రేడ్ ఖాసీం, కామ్రేడ్ చెన్నరెడ్డి లకు సన్మానం చేశారు. ఈ శతాబ్ది ఉత్సవల సందర్బంగా నియోజకవర్గం వ్యాప్తంగా వంద మంది సీనియర్ నాయకులు, పోరాటాయోధులకు సీపీఐ ఆధ్వర్యంలో సన్మానం చేయాలి నిర్ణహించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాజీ వారు మెంబర్ ఢిల్లేశ్వర్ రావు, వాసు, దుర్గయ్య, మోహన్ రెడ్డి, పరమేష్, జితేందర్,నర్సమ్మ, మల్లమ్మ, పదమ్మ, శారదా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ముందే బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

### - ముఖ్యమంత్రి మాదిగల పక్షాన మాట్లాడు తున్నారు : మాలమహానాడు, జాతీయ అధ్యక్షులు. వి ఎల్ రాజు.

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : తెలంగాణ లో వర్గీకరణ జరిగిన తరువాతే. ఎస్సీ. ఎస్టీ. బీసీ బ్యాక్ లాగ్ పోస్ట్ లు భర్తీ కోసం నోటిఫికేషన్ లు ఇస్తామని. అంతవరకు ఎటువంటి నియామక భర్తీ కి నోటిఫికేషన్ లు ఇవ్వమని సీఎం,రేవంత్ రెడ్డి ప్రకటించాడాన్ని మాలమహానాడు జాతీయ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం జరిగిన కేంద్ర కమిటీ సమావేశం లో జాతీయ అధ్యక్షులు. డాక్టర్. వి. ఎల్. రాజు మాట్లాడుతూ, సీఎం రేవంత్ విధానం రాజ్యాంగ వ్యతిరేకమైనదన్నారు. అలాంటి నిర్ణయం ను తక్షణమే ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత పదేళ్లు గా, 15 వేలకు పైగా బ్యాక్ లాగ్ పోస్ట్ లు భర్తీ కాకుండా ఉండటంవల్ల
ఎస్సీ. ఎస్టీ నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్నారని, ఆత్మ హత్యలు కు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. %వీ=ూ% తో కుమ్మక్కు అయిన సీఎం రేవంత్ రెడ్డి బ్యాక్ లాగ్ పోస్టు భర్తీ చేయకుండా తప్పించు కుంటున్నారని ఆరోపించారు. నిరుద్యోగుల జీవితాలు తో చెలగాటం ఆడితే
రేవంత్ రెడ్డి కి. కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ లో రాజకీయ సమాధి కడతామని,హెచ్చరించారు. రాష్ట్ర%ూ% లో వర్గీకరణ జరిగితే, మాలల తిరుగుబాటు చేస్తారని డాక్టర్. వి. ఎల్. రాజు హెచ్చరి%ూ%చారు. ఈ



సమావేశం లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు. జాతీయ గౌరవ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్. మాల మహానాడు, తెలంగాణ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి, నక్కా. దేవేందర్ రావు, మహిళ విభాగం జాతీయ అధ్యక్షురాలు %జ౧%. రోజలీలా.జాతీయ కౌన్సిల్ సభ్యులు నీరటి శంకర్. దళిత బహుజన పార్టీ, గ్రేటర్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్. సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బారావు.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం..పరిశోధనా రంగాలలో అపార అవకాశాలు

### గీతం ముఖాముఖిలో ఎమోరీ విశ్వవిద్యాలయ డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సింగ్లా



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజారోగ్యం ,పరిశోధనా రంగాలలో ఫార్మసీ విద్యార్థులకు విశ్వవ్యాప్తంగా అపార అవకాశాలు ఉన్నాయని అమెరికాలోని ఎమోరీ విశ్వవిద్యాలయ భారతీయ పరిశోధనా, విద్యా ఆవిష్కరణల డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సింగ్లా అన్నారు .గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ ను ఆయన నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భం గా ఫార్మసీ విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి లో డాక్టర్ నిఖిల్ పలు అంతర్దృష్ట లను పంచుకున్నారు. విద్యార్థుల పరిధిని విస్తృతం చేసేందుకు, వారి విద్యా, వృత్తిపరమైన విషయాలలో అంతర్జాతీయ అవకాశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.
ఎమోరీ విశ్వవిద్యాలయంతో సహకారం కోసం ప్రయత్నిస్తున్నామని, రెండు సంస్థలలో విద్యానుభవాలను పెంపొందించే, ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉమ్మడి పరిశోధనా కార్యక్రమాలు చేపట్టే వీలుందని ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ పేర్కొన్నారు. 'మా అంతర్జాతీయ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో ఈ పరస్పర చర్య ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది' అని డాక్టర్ దాస్ అన్నారు.
ఎమోరీ విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఐవోన్ ఫోసీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివకుమార్, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ పవన్ కుమార్ దీనిని సమన్వయం చేశారు.



# శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : శంభీపూర్ కార్యాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్, బాలరాజు, నరసింహలు గురువారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో జనవరి 19వ తేదీన జరగనున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆహ్వానిస్తూ, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## క్రీడాకారులు ఓటమిని సవాలుగా స్వీకరించాలి : కాసాని జ్ఞానేశ్వర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆటలో గెలుపోటములు సహజమని, ఓటమిని సవాలుగా స్వీకరిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కాసాని జ్ఞానేశ్వర్ క్రీడాకారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల హకీంపేట్ మైదానంలో స్వర్గీయ కాసాని జగదాంబ కాసాని కృష్ణ ముదిరాజ్ జ్ఞాపకార్థం జరిగినటువంటి 50వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మహిళా కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు ముగిసాయి. 33 జిల్లాల నుండి పాల్గొన్నటువంటి కబడ్డీ జట్లు గత మూడు రోజులుగా హోరా హోరీగా తలపడ్డాయి. ప్రథమ స్థానంలో రంగారెడ్డి జట్టు విజేతగా నిలువగా, ద్వితీయ స్థానంలో నల్గొండ, తృతీయ స్థానంలో వనపర్తి, కరీంనగర్ జిల్లా జట్లు నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఈ పోటీలు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందులోను మేడ్చల్ జిల్లాలో జరగడం అభినందనీయమని అన్నారు. గెలిచినటువంటి జట్టుకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్మన్ రాజేశ్వరి, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

# 28న రవీంద్రభారతిలో పీవీ మెమోరియల్ అవార్డు 2024 ప్రదానోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 28న రవీంద్రభారతిలో పీవీ నరసింహారావు మెమోరియల్ అవార్డు 2024 ను తెలంగాణ ప్రజా కవి, సాహితీవేత్త కాళోజి నారాయణరావుకు అందజేస్తున్నామని పివీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ డాక్టర్ టి హనుమాన్ చౌదరి, విశ్రాంత ఆర్టిఐ కమిషనర్ పోలా విజయబాబు, సి ఎస్ బి ఐ ఎస్ అకాడమీ డైరెక్టర్ ఎం బాల లత, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాదంశెట్టి అనిల్ కుమార్ లు మాట్లాడారు. సాహితీ మూర్తి, భారతరత్న పీవీ నరసింహారావు తెలుగు ప్రజలందరూ గర్వించదగిన వ్యక్తి అని కొనియాడారు. మహనీయుని అవార్డు కాళోజీ నారాయణరావుకు అందజేయడం శుభ పరిణామం అన్నాడు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే ఈ అవార్డు ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ, ఇతర ప్రముఖులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



మోతే, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దోసపాటి లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా 50 కేజీల బియ్యం అందచేసిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, మోతె గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రాంరెడ్డి, బొక్క యల్లా రెడ్డి బొక్క లింగారెడ్డి, సురకంటి హనుమారెడ్డి, బొడ్డు నర్సయ్య, అనంత్తుల శ్రీను, కారింగుల సైదులు, ఐతాబోయిన వెంకన్న, బొడ్డు సోమయ్య, పరీదు, అప్పల సైదులు, దోసపాటి నాగయ్య, దోసపాటి యేసు యూత్ నాయకులు చల్ల యల్లయ్య తురక వీరాస్వామి, సాయి, సంజీవ, నర్సింహా, నగేష్ పాల్గోన్నారు.

### శ్రీ పాండురంగ స్వామి భజన మండలి

# స్వర్ణోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

### జనవరి 4, 5న రాష్ట్రస్థాయి భజన పోటీలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీ పాండురంగ స్వామి భజన మండలి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్వర్ణోత్సవాలు పురస్కరించుకొని. జనవరి 4, 5, 6 తేదీలలో శని, ఆది, సోమ వారాలలో, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు భజన మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 4, 5 తేదీలలో తెలంగాణరాష్ట్ర స్థాయి భజన పోటీలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జనవరి 4 సాయంత్రం పద్మశ్రీ అవధానశారద డా"గరికిపాటి నరసింహారావుచే ఆధ్యాత్మిక ప్రవచనామృతం కార్యక్రమం నిర్వహించబడుతుంది. జనవరి 6న శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి వారి కళ్యాణమహోత్సవము నిర్వహించబడును. తదుపరి భజన పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవము, స్వర్ణోత్సవాల సంచిక ఆవిష్కరణ,అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు వారు తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.11 వేలు,నాలుగవ బహుమతి రూ.6 వేలు, కన్సోలేషన్ బహుమతి రూ.5000 చొప్పున మరియు ప్రశంసా పత్రం షీల్డ్ లను అందజేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి సేవా ఊరేగింపు కోలాట నృత్య కళాబృందం వారిచే పోచంపల్లి ప్రధాన పురవీధులగుండా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. పోటీలలో పాల్గొనే భజన బృందాలు 34 పేర్లు నమోదయాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి ఉపాధ్యక్షుడు భారత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, కోశాధికారి కొంగరి పండరీనాథ్, సభ్యులు సీత సత్యనారాయణ,గుర్రం యాదగిరి, గుర్రం సత్యనారాయణ, పొట్టబత్తిని లక్ష్మయ్య, సీత అంజయ్య, గుండు వెంకటేశం, భువనగిరి యాదగిరి, ఎలగందుల సదానందం, ఎలగందుల రవీందర్, నోముల అశోక్, చిట్టిమల్ల లక్ష్మినారాయణ, గుత్తికొండ పెంటయ్య, కొంగరి గోపాలకృష్ణ, గుత్తికొండ నాగేశ్వర్, దేవరకొండ అశోక్, భారత బాలయ్య, ముసునూరి బాలరత్నం ,కడవేరు నరేందర్, చెరిపల్లి భాస్కర్, సకినాల సిద్దేశ్వర్, గుర్రం కృష్ణ, భారత గిరివాసు, ఆడెపు బాలకృష్ణ, సీత పాండు, సీత నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ ః తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో గురువారం ఆత్మకూర్(ఎస్) మండలం ఏపూరు గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తాను జనవరి నెల నుండి సూర్యాపేటలో కార్యకర్తలకు పూర్తి సమయం అందుబాటులో వుంటానని తెలిపారు. ఏపూరు గ్రామం నుండి పెద్దసంఖ్యలో నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాల నుండి ఏపూరులో పార్టీకి సేవ చేస్తున్న వారికి పార్టీలో పదువులు ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఏపూరు గ్రామాన్ని దత్తత తీసుకున్నప్పటికి ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేస్తామని, పేదలకు ప్రభుత్వ పథకాలను అందిస్తామని వివరించారు. బిఆర్ఎస్ నాలుగో వార్డ్ మెంబర్ కారింగ లింగయ్య ఆధ్వర్యంలో బెల్లంకొండ రవి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి, మూడో వార్డు మెంబర్ పోకల మధుసూదన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అవిరె వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు కుంట సోమయ్య, దామిడి రాజు, నవిలె రమేష్, పరికపెల్లి శ్రీరంగం తదితరులు పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో 100 మందికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# యాదవ సామాజికవర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి

చౌటుప్పల్.మేజర్ న్యూస్.ః కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో భాగంగా యాదవ సామజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని అఖిలభారత యాదవ మహాసభ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకటేష్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని యాదవ భవనంలో అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ డివిజన్‌అధ్యక్షుడు గుండెబోయిన వెంకటేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభాలో 20 శాతం ఉన్న యాదవులకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం శూన్యం అని వాపోయారు. 0.5 శాతం, 1 శాతం ఉన్న సామాజిక వర్గాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వము మంత్రి పదవులు కట్టబెట్టిందని అన్నారు. 5 నుంచి 9 మంత్రి పదవులు కట్టబెట్టడం ఇదెక్కడి సామాజిక న్యాయమని అన్నారు. ఎన్నికల ముందు అన్ని వర్గాలకు సమాన దృష్టితో చూస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఎర్పాడాలని అన్ని వర్గాలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని అధికారం వచ్చాక వాళ్ళ సానుకులుకే మంత్రి పదవులు ఇవ్వడం సామాజిక న్యాయం కాదని తెలిపారు. ఇప్పటికైనా యాదవ సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవ్వకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవ సామాజిక వర్గం తగిన గుణపాఠం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘాం సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, ఆవుల మల్లయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్, ఎర్రసాని సతీష్, యాదవ్, నల్ల గణేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్, నాయకులు గుండెబోయిన వేణు యాదవ్, సాయికిరణ్ యాదవ్, మహేష్ యాదవ్, దంటిక శంకర్ యాదవ, నూనె రామచంద్రం యాదవ్ నాయకులు పాల్గొన్నారు.



# అటల్ బిహారీ వాజ్ పేయి సేవలు చిరస్మరణీయం



చౌటుప్పల్.మేజర్ న్యూస్.ః చౌటుప్పల్ మండలంలోని చిన్నకోండూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ 8, 9 బూత్ అధ్యక్షులు గాద రాజు, కొండూరు వికాస్ ఆధ్వర్యంలో భారతరత్న భారత మాజీ ప్రధాని సుపరిపాలకుడు అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాతరీయ జనత పార్టీ ఓబీసి మెర్చా మండల అధ్యక్షులు కాయితి ముత్యాలు గౌడ్ హాజరై మాట్లాడుతూ భాతరీయ జనత పార్టీకి అటల్ బిహారీ వాజ్ పేయ చేసిన సేవలు మరవలేనివని అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి పార్టీ కోస నిరంతరం కృషి చేసి కార్యకర్తలకు ఆదర్శంగా ఉండే సుపరిపాలకుడని తెలిపారు. ఆయన పార్టీకి నిత్య చిరస్మరణియుడని కొనియాడారు. అనంతరం వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి చింతపల్లి వినయ్ రెడ్డి, గ్రామ ఎలక్షన్ ఇన్చార్జీ ఎరుకల స్వామి, సీనియర్ నాయకులు దేవరకొండ కనకాచారి, బాతరాజు, సైదులు, ప్రసాదం శ్రీహరి, పూజరి నర్సింహ్మా, బాతరాజు రామకృష్ణ, చిలువేరు శవకుమర్, ఎలకరాజు మహేష్, దోర్నాల సాయిరాం, ప్రశాంత్, వీరవెల్లి బాలచారి, శివకేశరెడ్డి, గజ్జల సాయిచందు, అభిషేక్,తదితరులు పాల్గొన్నారు.

# టిబిఈఎస్ఎస్ నూతన కార్యవర్గ ఎన్నిక



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పాతులోతు ధారాసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా డి.రఘునాయక్, కోశాధికారిగా గుగులోతు హుస్సేన్ నాయక్‌లతో పాటు సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులుగా వాంకుడోత్ వెంకన్న నాయక్‌ను ఎన్నుకున్నారు. సంఘం మాజీ అధ్యక్షులు మంగత్య నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారిగా రాములు నాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పాతులోతు ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ బంజారా ఉద్యోగులు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం జారీ చేసిన 342 జీఓను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ డబ్ల్యుఎస్‌ను 10శాతం కోటాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అన్ని శాఖల్లోని బంజారా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉండాలని కోరారు. అనంతరం తమ నియామకానికి సహకరించిన సంఘం నాయకులు, బంజారా ఉద్యోగులకు నూతన కమిటి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బాలోజీ నాయక్, డి లాలూ నాయక్, జి మోతిలాల్, బి పాండు, డి తావూరియా, జి రమేష్, డి రఘుపతి నాయక్, వినోద్, హౌసింగ్, రామ్‌సింగ్, లావుడ్య చందూలాల్ నాయక్, లింగ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహన్ రంగ 36వ వర్ధంతి వేడుకలు

తిరుమలగిరి మేజర్ న్యూస్:- తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలొని తెలంగాణ చౌరస్తాలో మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో కాపునాయకుడు వంగవీటి మోహన్ రంగ 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలొ మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాస్,తుంగతుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పసునూరి శ్రీనివాస్ ,ఆలేటి శంకర్,సారంగుల నర్సయ్య, నాగు వెంకన్న, కొమ్ము రాములు,శ్రీరాములు,రాజేశ్వర్,కొమ్ము భాస్కర్, ఉపేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.